# న్యాయవాద పరిషత్

# న్యాయవాదులకు తరగతులు

**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జూనియర్ న్యాయవాదులు కమిషనర్లు గా నియమించ బడుతు న్నారు. వారికీ కమీషనర్ వర్క్ ఎలా నిర్యహించాలి, మార్కింగ్ ఆఫ్ డాకుమెంట్స్ ఎలా చెయ్యాలి అనే అంశాలపై అవగాహన సదస్సును ఖమ్మం న్యాయవాద పరిషత్ వారి ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ దగ్గర లో గల వేదిక ఫంక్షన్ హాల్ నందు గురువారం సాయంత్రం ఐదున్నర గంటలకు అవగాహన



సదస్సు ఏర్పాటు చేయనైనది. ఈ సదస్సు కు ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు, గెస్ట్ అఫ్ హానర్ మరియు స్పీకర్ గా ఫామిలీ కోర్టు న్యారమూర్తి జీవీ మహేష్ నాథ్, ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి, విమెన్ కోర్టు జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. రమేష్ అతిధిలు గా హాజరువుతున్నారు, కావున న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమం ను జయప్రదం చేయలని న్యాయవాద పరిషత్ - ఖమ్మం శాఖ అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# కేసీఆర్ వీరాభిమాని మృతి

# మాజీ ఎమ్మెల్యే సండ్ర నివాళి

**సత్తుపల్లి, కెరటం న్యూస్**



టిఆర్ఎస్ వర్కింగ్ పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ వీర అభిమాని అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం ఆయన మృతదేహానికి ఘన నివాళులర్పించారు .. పెనుబల్లి మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు బన్నే మణికంఠ అనే యువకుడికి ఇటీవల బోన్ క్యాన్సర్ వ్యాధి సోకింది. ఆ యువకుడు కేటీఆర్ వీర అభిమాని కావడంతో కేటీఆర్ ని చూడాలని కోరిక కలిగింది దీంతో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆ యువకుడి స్వగృహానికి వెళ్లి నేరుగా కేటీఆర్ తో వీడియో కాల్ లో మాట్లాడిపించిన సంగతి తెలిసిందే. బోన్ క్యాన్సర్ వ్యాధి చివరి స్టేజిలో ఉండి వద్భుతం కావడంతో మంగళవారం రాత్రి మృతిచెందాడు.. బుధవారం సండ్ర ఆయన మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ధైర్యంగా ఉండాలి సూచించారు.. సండ్రావెంట మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు మాజీ జెడ్పిటిసి చక్కిలాల మోహన్రావు స్థానిక నాయకులు యలమర్తి శ్రీనివాసరావు ఎలమర్తి రాంబాబు ఎమ్మడి వెంకీ పరకాల చంటి వెంకీ మరకల రెంట రాము తదితరులు ఉన్నారు.

# యూపీఐపై చార్జీల దోపిడీ

# పేదోడి జేబు కొట్టే కుట్ర

## డీసీసీ అధ్యక్షులు నూతి

**వనం నాగయ్య, కెరటం న్యూస్**



యూపిఐ పై చార్జీల దోపిడీ - పేదోడి జేబు కొట్టే కుట్రతో కేంద్రం ప్రభుత్వ విధానాలపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఫైర్ అయ్యారు. సామాన్యుడు డిజిటల్ పేమెంట్ చేస్తే కూడా చార్జీల పేరుతో దోచుకోవాలని చూస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరు దారుణమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ధ్వజమెత్తారు. కొత్తగా యూపిఐ పేమెంట్లపై చార్జీలు వసూలు చేయాలని కేంద్రం యోచిస్తుండటంపై ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “నోట్ల రద్దుతో మొదలుపెట్టి డిజిటల్ ఇండియా అని గొప్పలు చెప్పి, ఇప్పుడు అదే డిజిటల్ లావాదేవీలపై చార్జీల పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల రక్తం తాగాలని చూస్తోంది బీజేపీ. టీ కొట్టు, కూరగాయల బండి దగ్గర కూడా 10 రూపాయలు యూపిఐ చేస్తే చార్జీ కట్టాలా? ఇది దోపిడీ కాదా? అదే విధంగా నాడు నల్లధనం తీసుకొచ్చి పేద ప్రజల అకౌంట్ లో వేస్తామని మోసంచేసింది నిజం కాదా? కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు మాఫీ చేసే మోదీ ప్రభుత్వం, సామాన్యుడి చెమట డబ్బుపై కన్నేసింది. బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్ లేదని దోపిడీ, ఇప్పుడు యూపిఐ చేస్తే దోపిడీ. ఇది ప్రజా ప్రభుత్వమా? దోపిడీ ప్రభుత్వమా? తక్షణమే యూపిఐ చార్జీల ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. బీజేపీ దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడతాం” అని హెచ్చరించారు.

## కూల్చివేతలే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా

# మాజీ మంత్రి పువ్వాడ

## శ్రీనివాస్ నగర్ బాధితులకు పువ్వాడ మద్దతు

**వనం నాగయ్య, కెరటం న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వానికి విధ్వంసం, కూల్చివేతలు తప్ప మరో ఎజెండా కనిపించడం లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులకు ఆయన మద్దతు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం కొత్తగా నిర్మించిన ఇళ్ల కంటే, వివిధ కారణాలతో కూల్చివేసిన ఇళ్లే ఎక్కువగా ఉన్నాయని పువ్వాడ ఆందోళన వ్యక్తం చేశారు. వికాసం, అభివృద్ధి చేపట్టడం చేతకాని ప్రభుత్వం విధ్వంసానికి పాల్పడుతోందని మండిపడ్డారు. పేదల ఇళ్లను కూల్చివేసి వారి జీవనోపాధిపై ప్రభావం చూపడం సరికాదని, పేదల పొట్ట కొట్టే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇళ్ల కూల్చివేత ఆలోచనను వెంటనే విరమించుకోవాలని కోరారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఖమ్మం నగరంలో అనేక మంది పేదలకు ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు, పేదలకు గృహ వసతి కల్పించేందుకు చర్యలు చేపట్టామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేశారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధికి నిదర్శనమైతే, ఇప్పుడు పేదల ఇళ్లు కూల్చివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మిగిలిన ఘనతగా మారిందని ఆయన విమర్శించారు.

కెరటం న్యూస్
9441877695